Investors are requested to take note that the Fund evaluates Risk-o-Meter for the Schemes on monthly basis and are disclosed along with the Portfolio of the Scheme. Any change in risk-o-meter will be communicated by way of Notice cum Addendum and by way of an e-mail or SMS to unitholders of that particular scheme.

Pursuant to the above, necessary changes will be carried out in the relevant sections of the SID/KIM of the Schemes of the Edelweiss Mutual Fund ("the Fund"). All the other provisions and terms and conditions of the Schemes of the Fund shall remain unchanged.

This addendum shall form an integral part of the SID/KIM of the Schemes of the Fund, as amended from time to time.

Investors are requested to take note of the above.

For **Edelweiss Asset Management Limited**
(Investment Manager to Edelweiss Mutual Fund)
Sd/-
Radhika Gupta
Managing Director & CEO
(DIN: 02657595)

Place : Mumbai
Date : December 8, 2021

For more information please contact:
Edelweiss Asset Management Limited (Investment Manager to Edelweiss Mutual Fund)
CIN: U65991MH2007PLC173409
Registered & Corporate Office: Edelweiss House, Off C.S.T Road, Kalina, Mumbai - 400098; **Tel No:- 022 4093 3400 / 4097 9821**
Toll Free No. 1800 425 0090 (MTNL/BSNL), Non Toll Free No. 91 40 23001181, Fax: 022 4093 3401 / 4093 3402 / 4093 3403
Website: www.edelweissmf.com

MUTUAL FUND INVESTMENTS ARE SUBJECT TO MARKET RISKS, READ ALL SCHEME RELATED DOCUMENTS CAREFULLY.

(This is a Public Announcement for information purposes only and not for publication or distribution and is not an Offer Document)

TILAK VENTURES LIMITED

CIN: L65910MH1980PLC023000

Our Company was originally incorporated on August 18, 1980, as a private limited company, under the name and style 'Tilak Finance Limited' under the provisions of the Companies Act, 1956, with the Registrar of Companies, Bombay bearing registration number '23000 of 1980' and vide Certificate of Commencement of Business dated October 25, 1980. The name of our Company was changed to 'Out Of City Travel Solutions Limited' and a fresh certificate of incorporation consequent upon change of name was issued by the Registrar of Companies, Maharashtra, Mumbai on December 28, 2011. Subsequently, the name of our Company was further changed to 'Tilak Finance Limited' and a fresh Certificate of Incorporation pursuant to change of name was issued by the Deputy Registrar of Companies, Mumbai on March 28, 2014. Subsequently again, the name of our Company was further changed to 'Tilak Ventures Limited' and a fresh Certificate of Incorporation pursuant to change of name was issued by the Deputy Registrar of Companies, Mumbai on October 23, 2014.

Registered Office: E-109, Crystal Plaza, New Link Road, Opposite Infinity Mall, Andheri (West), Mumbai – 400 053, Maharashtra, India
Contact Details: +91-915209641/42; **Contact Person:** Mr. Davendra Kumar, Company Secretary and Compliance Officer;
Email-ID: tilakfin@gmail.com; **Website:** www.tilakfinance.com;

PROMOTERS OF OUR COMPANY ARE
HANDFUL INVESTRADE PRIVATE LIMITED, AGRAWAL BULLION LIMITED, AND BANAS FINANCE LIMITED

RIGHTS ISSUE OF UP TO [•] PARTLY PAID-UP* EQUITY SHARES OF FACE VALUE OF ₹1.00/- (RUPEE ONE ONLY) ('EQUITY SHARES') EACH AT A PRICE OF ₹[•]/- (RUPEES [•] ONLY) PER RIGHT SHARE (INCLUDING A PREMIUM OF ₹[•]/- (RUPEES [•] ONLY) PER RIGHT SHARE) ('ISSUE PRICE') ('RIGHT SHARES') FOR AN AMOUNT UP TO ₹48,50,00,000.00/- (RUPEES FORTY-EIGHT CRORES FIFTY LAKHS ONLY) ON A RIGHTS ISSUE BASIS TO THE ELIGIBLE SHAREHOLDERS OF TILAK VENTURES LIMITED ('COMPANY' OR 'ISSUER') IN THE RATIO OF [•] RIGHT SHARES FOR EVERY [•] EQUITY SHARES HELD BY SUCH ELIGIBLE SHAREHOLDERS AS ON THE RECORD DATE, [•] ('ISSUE'). THE ISSUE PRICE IS [•] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARE. FOR FURTHER DETAILS, KINDLY REFER TO THE SECTION TITLED 'TERMS OF THE ISSUE' BEGINNING ON PAGE 128 OF THIS DLOF.

**Assuming full subscription*

This Public Announcement is being made in compliance with the provisions of Regulation 72 (2) of the Securities and Exchange Board of India (Issue of Capital and Disclosure Requirements), 2018 as amended **('SEBI ICDR Regulations')** to state that Tilak Ventures Limited is proposing subject to requisite approvals, market conditions, and other considerations, for an issue of Equity Shares on rights basis and has on December 07, 2021 filed the Draft Letter of Offer dated December 07, 2021 **('DLoF')** with the BSE Limited, the stock exchange on which the Equity Shares of the Company are presently listed **('BSE')**. Since the size of the Issue is less than Rupees Fifty Crores, as per the SEBI (ICDR) Regulations, the DLoF has not been filed with the Securities and Exchange Board of India **('SEBI')** nor SEBI shall issue any observation on the DLoF.

This Public announcement has been prepared for publication in India and may not be released in any other jurisdiction. Please note that the distribution of the DLoF and the Issue of Equity Shares on a rights basis to persons in certain jurisdictions outside India may be restricted by legal requirements prevailing in those jurisdictions. Accordingly, any person who acquires Rights Entitlements or Rights Shares will be deemed to have declared, warranted, and agreed that at the time of subscribing to the Rights Shares or the Rights Entitlements, such person is not and will not be in the United States and/or in other restricted jurisdictions. The Right Shares of the Company have not been and will not be registered under the United States Securities Act of 1933, as amended **('Securities Act')**, or in any other jurisdiction which have any restrictions in connection with offering, issuing and allotting Rights Equity Shares within its jurisdiction and/or to its citizens. The offering to which the DLoF relates is not and under no circumstances is to be construed as, an offering of any Right Shares or Rights Entitlements for sale in the United States or any other jurisdiction other than India or as a solicitation therein of an offer to buy any of the said Right Shares or Rights Entitlement.

Investment in equity and equity related securities involves a degree of risk and investors should not invest any funds in this Issue unless they can afford to take the risk of losing their investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in this Issue. For taking an investment decision, investors must rely on their own examination of our Company and this Issue including the risks involved. The Right Shares have not been recommended or approved by SEBI nor does SEBI guarantee the accuracy or adequacy of this DLoF. Investors are advised to refer to the section titled *'Risk Factors'* beginning on page 21 of the DLoF before investing in the Issue.

For details on the share capital of our Company, please refer to the section titled *'Capital Structure'* beginning on page 44 of the DLoF.

Note: Capitalized terms not defined herein shall have the same meanings ascribed to such terms in the DLoF.

LEAD MANAGER TO THE ISSUE	REGISTRAR TO THE ISSUE
CAPITALSQUARE Teaming together to create value **CAPITALSQUARE ADVISORS PRIVATE LIMITED** 208, 2nd Floor, AARPEE Center, MIDC Road No 11, CTS 70, Andheri (E), Mumbai – 400093, Maharashtra, India; **Contact Details:** +91-22-66849999/ +91-9874283532; **Website:** www.capitalsquare.in; **Email ID/ Investor Grievance ID:** tanmoy.banerjee@capitalsquare.in, **Contact Person:** Mr. Tanmoy Banerjee **SEBI Registration Number:** INM000012219;	LINK Intime **LINK INTIME INDIA PRIVATE LIMITED** C 101, 247 Park, L.B.S. Marg, Vikhroli (West), Mumbai – 400083, Maharashtra, India; **Contact Details:** 022 - 4918 6200; **Fax Number:** 022 - 4918 6195; **E-mail ID:** tilakventures.rights@linkintime.co.in; **Investor grievance e-mail:** tilakventures.rights@linkintime.co.in **Website:** www.linkintime.co.in; **Contact Person:** Mr. Sumeet Deshpande **SEBI Registration Number:** INR000004058

Disclaimer: Tilak Ventures Limited is proposing, subject to the receipt of requisite approvals, market conditions, and other considerations, to make a right issue of its Equity Shares and has filed the DLoF with BSE Limited. The DLoF is available on BSE website at www.bseindia.com as well as on the website of the Lead Manager at www.capitalsquare.in. Investors should note that investment in equity shares involve a high degree of risk and for details relating to the same, see the section titled 'Risk Factors' on page 21 of the DLoF.

On behalf of Board of Directors
Tilak Ventures Limited
Sd/-
Girraj Kishor Agrawal
Executive Director- Chief Executive Officer

Place: Mumbai
Date: December 08, 2021

రోశయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉపరాష్ట్రపతి

● బడ్జెట్‌లో దిట్ట అని కొనియాడిన వెంకయ్యనాయుడు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఇటీవల కన్నుమూసిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కుటుంబసభ్యులను ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు బుధవారం పరామర్శించారు. ఎస్ఆర్ నగర్‌లోని రోశయ్య నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన వెంకయ్యనాయుడు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, రోశయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. ఆర్థిక విషయాల్లో రోశయ్య దిట్ట అని కొనియాడారు. అసెంబ్లీలో 15 పర్యాయాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత ఆయనదేనని అన్నారు. తెలుగు తనానికి రోశయ్య నిలువెత్తు నిదర్శనమన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై అనేక సార్లు కలిసి పని చేశామన్నారు. చిన్నప్పటి నుంచి రోశయ్య తనకు తెలుసన్నారు. తమిళనాడు గవర్నర్‌గా ఉన్నప్పుడు ఫోన్‌లో అనేక సార్లు మాట్లాడుకున్నామన్నారు. ప్రజా జీవితంలో సంప్రదాయాలు, విలువలు పాటించాలని రోశయ్య తాపత్రయపడే వారన్నారు. మండలి, అసెంబ్లీలో సామాన్యులను ప్రభావితం చేసేలా రోశయ్య ప్రసంగాలుండేవని, ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి చట్టసభల్లో మాట్లాడేవారన్నారు. రోశయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని వెంకయ్యనాయుడు అన్నారు.

నేడు కాంగ్రెస్ జెండా పండుగ

● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా నేడు కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహిస్తున్నామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పండుగను పోలింగ్ బూత్ స్థాయిలతో ఎగురవేయించాలని పీసీసీ నిర్ణయించిందన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. సోనియా గాంధీ జన్మదినంతో పాటు డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన వచ్చిందని, ఈ రెండు ప్రాధాన్యతలు కలిగిన రోజు కనుక డిజిటల్ మెంబర్ షిప్ ప్రారంభిస్తున్నామని చెప్పారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ అసెంబ్లీ పరిధిలోని పోలింగ్ బూత్‌లో మెంబర్ షిప్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 26 వరకు పార్టీ డిజిటల్ మెంబర్ షిక్ కొనసాగనుందన్నారు.

ముందు వానాకాలం ధాన్యం కొనండి: షర్మిల

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వానాకాలం ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి షర్మిల విమర్శించారు. కల్లాల్లో రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగి పంట ధాన్యం కొనుగోలు యాసంగి వద్దు కొనుగోలు దేవుడెరుగు, ముందు వానాకాలం పంట కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఒప్పంద ఉద్యోగులకు శుభవార్త

● పిల్ కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణపై దాఖలైన పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. వివిధ శాఖల్లో ఒప్పంద ఉద్యోగులను క్రమ బద్ధీకరించేందుకు 6 ఫిబ్రవరి 2016న రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 18 ని జారీ చేసింది. ఒప్పంద ఉద్యోగుల ధృవపత్రాల పరిశీలన కూడా ప్రారంభించింది. జీవోను సవాల్ చేస్తూ 2017లో నిరుద్యోగులు జె. శంకర్, ఎన్. గోవిందరెడ్డిలు హైకోర్టులో పిల్ వేశారు. అప్పట్లో విచారణ జరిపిన హైకోర్టు జీవోపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వు లను జారీ చేసింది. స్టే వల్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ నిలిచిపోయింది. పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ తుకారాం ధర్మాసనం విచారణ చేపట్టింది.

చిరుధాన్యం... ఆహార ఔషధం!

● తినాల్సిన దానికంటే తక్కువ తీసుకుంటున్న చిరుధాన్యాలు
● నేషనల్ న్యూట్రిషన్ మానిటరింగ్ సర్వేలో వెల్లడి
● మిల్లెట్ ఇయర్‌గా 2023

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పులు చోటుచేసుకోవడంతో రోగ నిరోధకశక్తి కోల్పోవడంతో పాటు, తరచూ అనారోగ్యం పాలవ్వాల్సి వస్తోంది. ఈ తరుణంలో ప్రజల్లో రోగనిరోధకశక్తి పెరిగి, ధృఢంగా తయారుకావాలంటే భోజనంలో చిరుధాన్యాల పాత్ర కీలకం. కానీ ప్రస్తుతం చిరుధాన్యాల పంటలే తక్కువ ఉండడం, గ్రామీణ ప్రాంతాల్లోనూ మిల్లెట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోకపోవడంతో వాటి ద్వారా లభించే పోషకాలు అందడం లేదు. తత్ఫలితంగా ప్రజల్లో విటమిన్ల లోపం, కాల్షియం సమస్యలు, ఐరన్ లోపాల్లాంటివి రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒకమనిషి సగటున రోజుకు తినాల్సిన దానికంటే తక్కువ మోతాదులో చిరుధాన్యాలను తీసుకుంటున్నారని, ఇది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోనే ఉందని నేషనల్ న్యూట్రిషన్ మానిటరింగ్ సర్వే తెలిపింది. దీని ప్రకారం భోజనంలో చిరుధాన్యాల పాత్ర ఏంటన్న వివరాలను సైతం ఈ సర్వే తెలుపుతూ నివేదికలను రూపొందిస్తుంది. ఈ నివేదికలు, సర్వేల ప్రకారం ప్రస్తుత సమయంలో చిరుధాన్యాల పాత్ర, దాని ఆవశ్యకతలను న్యూట్రిషన్ నిపుణులు వివరిస్తున్నారు.

40గ్రాములే తీసుకుంటున్న ప్రజలు..

మనిషి రోజుకు సగటున 400గ్రాములు అన్ని రకాలు కలుపుకుని భోజనంగా తీసుకుంటే అందులో సింహభాగం చిరుధాన్యాలకు కేటాయించాలని నేషనల్ న్యూట్రిషన్ నిపుణులు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం వారి సర్వే ప్రకారం ఒక్కో మనిషి రోజుకు కేవలం 40 గ్రాములు మాత్రమే చిరుధాన్యాలను తీసుకుంటున్నారని, దీన్ని కనీసం 75 నుంచి 100 గ్రాములకు పెంచాల్సి ఉందని న్యూట్రిషన్ నిపుణులు డా.లక్ష్మయ్య ఆంధ్రప్రభతో అన్నారు. అంతేకాకుండా తీసుకుంటున్న భోజనంలోనూ కావాల్సినంత పోషకాలు ఉండడం లేదని తెలిసిందన్నారు. అయితే ఇదే సమయంలో మన దగ్గర ప్రోటీన్ లోపం లేదని చెప్పారు. ముఖ్యంగా భోజనంలో పండ్లు, కూరగాయలు, నట్స్, ఆకుకూరలు, అన్నం, చపాతీ లాంటి వాటితో పాటు చిరుధాన్యాలకు సంబంధించి రకాలను కూడా తీసు కోవాలని సూచిస్తున్నారు. వీటితో పాటు నాన్ వెజ్, గుడ్డు, పాలతోనూ కొంతమేర విటమిన్లు లభించనున్నాయి. ప్రస్తుతం ప్రోటీన్ కంటే కూడా ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉన్న భోజనం అవసరమని కూడా చెబుతున్నారు.

మిల్లెట్ ఇయర్‌గా 2023..

2023 ఏడాదిని మిల్లెట్ ఇయర్‌గా ప్రభుత్వాలు గుర్తిస్తున్నాయి. మిల్లెట్ ఇయర్ అంటే.. భవిష్యత్ ప్రజల ఆరోగ్యంలో ఇవే ప్రధాన పాత్ర పోషిస్తుండగా, వీటి పెంపు, సాగు, సాగుకు అవసరమైన రాయితీలు ఇవ్వడంతో పాటు ప్రపంచం మొత్తం మిల్లెట్స్‌ను వినియోగించడం, మన దేశంలోనూ వీటి ఆవశ్యకతను తెలుపుతూ ప్రచారం చేయాలని అన్ని దేశాలు భావిస్తున్నాయి. ఇందుకోసం 2023ను మిల్లెట్ ఇయర్‌గా గుర్తించారు. దీనికి సంబంధించి ఇప్పటికే పలు కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయి.

ఆహార మంత్రం..చిరుధాన్యం..

ప్రస్తుతం యావత్ సమాజాన్ని కొవిడ్ కకావికలం చేస్తుండగా, కొవిడ్ ఉన్నా.. లేకున్నా ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే.. శరీరానికి కావాల్సిన పోషకాలు అందాలంటే మాత్రం చిరుధాన్యాలను భోజనంలో తీసుకోవాలని న్యూట్రిషన్ నిపుణులు చెబుతున్నారు. రాగి, సజ్జల్లో కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, బి విటమిన్‌లు లభిస్తాయి. ముఖ్యంగా సజ్జల ద్వారా మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ బి-9 లభిస్తుండగా విటమిన్ బి-9 గర్భిణులకు ఎక్కువగా ఉపయోగపడుతుండడంతో పాటు కాల్షియం ఎక్కువగా ఉండడంతో ఎముకల ధృఢత్వానికి ఉపయోగపడుతుంది. వీటితోపాటు మిగతా మిల్లెట్లలోనూ పలు రకాల విటమిన్లు, జింక్, ఐరన్‌లు లభించనున్నాయి. కనుక చిరుధాన్యం ఆహార మంత్రగా పనిచేస్తుందని నిపుణుల సర్వేల్లో తేలింది.

మిల్లెట్స్ 10 రకాలు..

భోజనంలో భాగం చేసుకోవాల్సిన మిల్లెట్స్‌లో ప్రధానంగా 10 రకాలున్నాయి. సామలు, కొర్రలు, అరికలు, ఊదలు, అండు కొర్రలు, సజ్జలు, రాగులు, ఒరుగులు, జొన్నలు, మొక్కజొన్న రకాలను అధిక భాగం తీసుకోవాలి.

భోజనంలో చిరుధాన్యాలు పెరగాలి..

ప్రజలకు అవగాహన తీసుకురావడంతో పాటు, చిరుధాన్యాలను ఎక్కువగా అందుబాటులో ఉండేలా చూడాలి. అదే విధంగా ప్రస్తుతం తీసుకుంటున్న 40 గ్రాములను, 100 గ్రాములకు పెరిగేలా చూడాలి. చిరుధాన్యాలను భోజనంలో తీసుకోవడంలో ప్రజలు అనాసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం మన దగ్గర ప్రోటీన్ సమస్య లేదు, ఫైబర్ తక్కువగా ఉంటుంది. కనుక ప్రోటీన్ కంటే కూడా ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటే ఆహారాన్ని ప్రజలు ఎక్కువగా తీసుకోవాలి.

డా.ఆవుల లక్ష్మయ్య, సీనియర్ సైంటిస్ట్, పబ్లిక్ హెల్త్ అండ్ ఎపిడిమాలిజిస్ట్, ఐసీఎంఆర్.

ఇంధన వనరులను మెరుగుపర్చాలి

● పర్యావరణానికి హాని కలగకుండా భవన నిర్మాణాలు చేపట్టాలి
● అత్యాధునిక సౌకర్యాలతో ఈఆర్‌సీ భవనం నిర్మిస్తుండటం అభినందనీయం: గవర్నర్ తమిళిసై
● ఈఆర్‌సీ భవనానికి భూమి పూజచేసిన గవర్నర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పర్యావరణానికి హాని కలగకుండా భవన నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. అత్యాధునిక సౌకర్యంతో ఈఆర్‌సీ భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. లక్డీకాపూల్‌లో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి భవన నిర్మాణానికి గవర్నర్ తమిళి సై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణానికి హానీ కలగకుండా నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇంధన వనరులను మరింత మెరుగు పర్చాలని పర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశ ప్రగతికి చవక, మెరుగైన విద్యుత్ సరఫరా అవసరమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశ్వసిస్తారని గవర్నర్ గుర్తు చేశారు. ఈఆర్సీకి కొత్త భవన నిర్మాణం చేపట్టడం అనందంగా ఉందన్నారు. ఈ భవన నిర్మాణంలో సౌర విద్యుత్, పర్యావరణ హిత ప్రత్యేకతలున్నాయని గవర్నర్ ప్రశంసించారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు ఈఆర్సీకి కొత్త భవనం పూర్తి కానుందని వెల్లడించారు. ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు మాట్లాడుతూ విద్యుత్ నియంత్రణ భవనం పూర్తిగా పర్యావరణ రహితం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగించి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఈ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో టీఎస్ జెన్‌కో, టీఎస్ ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, డీజీపీ మహేం దర్‌రెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, స్పెషల్ సీఎస్ సునీల్ శర్మ పాల్గొన్నారు.

విద్యార్థుల కంటే డిగ్రీ సీట్లే ఎక్కువ!

● ఇంటర్‌లో పాస్ అవుతున్న విద్యార్థులు 3.20 లక్షలే ● డిగ్రీలో ఉన్న సీట్లు మాత్రం 4.60 లక్షలపైనే
● ఇంటర్ తర్వాత డిగ్రీలో చేరుతున్న విద్యార్థులు కేవలం 2.50 లక్షలలోపే

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణలో చేరే విద్యార్థుల కంటే డిగ్రీ సీట్లే ఎక్కువగా ఉన్నాయి. దీంతో డిగ్రీలో సీట్లు భారీగా మిగిలిపోతున్నాయి. ఇది ఈ ఒక్క ఏడాది మాత్రమే కాదు. గత కొన్నేళ్లుగా ఇదే తంతు. ప్రతీ ఏటా 50 శాతంపైగానే సీట్లు భర్తీ కాకుండా ఖాళీగా మిగిలిపోతున్నాయి. ప్రతి ఏడాది ఇంటర్ విద్యార్థులు దాదాపు 5 లక్షల మంది వార్షిక పరీక్షలు రాస్తుంటే.. అందులో 3.20 లక్షల నుంచి 3.50 లక్షల లోపే విద్యార్థులు ఇంటర్‌లో పాస్ అవుతున్న పరిస్థితి. డిగ్రీలో సీట్లు మాత్రం 4.60 లక్షలపైనే ఉన్నాయి. డిగ్రీ అడ్మిషన్ల తర్వాత ప్రతి ఏడాది 2.10 లక్షలకు పైన సీట్లు మిగిలుతున్నాయి. రాష్ట్రంలో 1080 ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో 4,66,345 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే అడ్మిషన్లు మిగిసిన సమయానికి ఈ ఏడాది 2,49,266 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 2,17,079 సీట్లు మిగిలాయి. 2020-21 లో మొత్తం కాలేజీలు 1103 ఉంటే అందులో 4,54,703 సీట్లు అందుబాటులో ఉండగా, 2,47,601 సీట్లు మాత్రమే భర్తీ కాగా, ఇంకా 2,07,102 సీట్లు మిగిలాయి. 2019-20 లో 1103 కాలేజీల్లో 4,28,480 సీట్లకు 2,15,467 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 2,13,013 సీట్లు మిగిలాయి. అదేవిధంగా 2018-19 ఏడాదిలో మొత్తం కాలేజీలు 1151 ఉంటే, వాటిలో 4,43,269 సీట్లు అందు బాటులో ఉండగా, 2,33,946 సీట్లు మాత్రమే భర్తీకాగా, ఇంకా 2,09,323 సీట్లు మిగిలాయి. అంటే దాదాపు 50 శాతం వరకు సీట్లు డిగ్రీలో ప్రతి ఏడాది మిగులుతూ వస్తున్నాయి.

50 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు...

రాష్ట్రంలో ప్రస్తుతం 1080 డిగ్రీ కాలేజీలు ఉంటే దాదాపు 50 డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. సుమారు 250 కాలేజీల్లో 50 లోపే అడ్మిషన్లు నమోదైనట్లు తెలిసింది. ఒక్కరు కూడా చేరని ఆ 50 కాలేజీలన్నీ ప్రైవేట్ కళాశాలలే ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రధానమైన యూనివర్సిటీ పరిధిలోనే ఈ కాలేజీలు ఉన్నట్లు తెలుస్తోంది. జీరో అడ్మిషన్లు నమోదవుతున్న కాలేజీలు, ఆయా కోర్సుల్లో జీరో అడ్మిషన్లు నమోదవుతున్న కాలేజీలు ఇందులో ఉంటున్నాయి. అసలు డిగ్రీలో చేరేవాళ్లే లేనప్పుడు ఇన్ని కాలేజీలు, సీట్లు అవసరమా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. అయినా కానీ ఇలాంటి కాలేజీలపైన ఉన్నత విద్యామండలి దృష్టి సారించట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంచి కాలేజీలకే గుర్తింపునిస్తూ, ఆయా కాలేజీ ల్లోనే కోర్సుల సంఖ్య పెంచితే విద్యార్థులకు ఉపయోగం ఉంటుంది. తద్వారా అనవసరమైనా కాలేజీల్లో చేరకుండా ఉన్నటువంటి మంచి కాలేజీల్లోనే విద్యార్థులు చేరేవీలుం టుంది. అలాకాకుండా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాల ఒత్తిడి కారణంగానే సీట్లు నిండకున్నాగానీ అన్ని కాలేజీలకూ అధికారులు అనుమతులిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వృత్తి విద్యా కోర్సులకే మొగ్గు...

ప్రతి ఏడాది ఇంటర్ విద్యార్థులు 5 లక్షల మంది పరీక్షలు రాస్తుంటే అందులో 3.20 లక్షల మంది మాత్రమే పాసై బయటికి వస్తున్నారు. ఇందులోనూ 60 వేల నుంచి 70 వేల మంది విద్యార్థులు ఇంజినీరింగ్, బీఫార్మసీ, పారా మెడికల్, ఇతర సాంకేతిక విద్యా కోర్సులవైపు వెళ్తున్నారు. మిగతా 2.50 లక్షల మంది విద్యార్థులే డిగ్రీలో చేరుతున్నారు. ఉగ్రీలో ఉన్న సీట్లేమో 4.50లక్షలకు పైన ఉంటే చేరుతున్న వారు మాత్రం ప్రతి ఏటా దాదాపు 2.50 లక్షలలోపే ఉంటు న్నారు. గత కొన్నేళ్లుగా డిగ్రీపై విద్యార్థుల్లో క్రేజ్ తగ్గింది. డిగ్రీ కోర్సులు చేసిన వారికి ఉపాధి అవకాశాలు తక్కువగా ఉంటు న్నాయి. ఉపాధి అవకాశాలకు అనుగుణంగా డిగ్రీ కోర్సులను మార్చితే గానీ విద్యార్థులు ఇటువైపుగా చూసే అవకాశంలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా ఉన్నత విద్యామండలి అధికారులు దృష్టిసారించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

తీన్మార్ మల్లన్న జర్నలిస్టుకాదు... యాంకరే

● మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తీన్మార్ మల్లన్నగా పిలవబడు తున్న చింతపండు నవీన్‌కుమార్ జర్నలిస్టు కాదని, యాంకర్ మాత్ర మేనని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సంఘ్‌పరివార్‌కు చెందిన ఆయన.. ఒక జర్నలిస్టుగా ముసుగేసుకుని బీజేపీ కోసం పని చేస్తున్నారని బుధవారం ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న సుస్థిర రాజకీయ వ్యవస్థను అస్థిరపర్చేందుకు కుట్ర చేస్తున్నారని, నవీన్ తనకు తాను అతిగా ఊహించుకుని పగటి కలలు కంటున్నారని మంత్రి పేర్కొన్నారు. బెదిరింపులు, బ్లాక్‌మెయిళ్లకు పాల్పడిన మల్లన్న.. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. బీజేపీ దేశాన్ని సర్వ నాశనం చేస్తోందని, మతకలహాలు, కుల కలహాలతో ఎస్సీలను ఊచకోత కోసి అరాచానికి పాల్పడింది బీజేపీ కాదా..? అని మంత్రి నిలదీశారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు సంస్కారంగా మాట్లాడాలని లేదంటే చట్టప్రకారం చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు.

మరో 205 మందికి కరోనా

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ వ్యాప్తంగా మరో 205 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. తాజా కేసులను కలుపుకుంటే ఇప్పటి వరకు రాష్ట్రంలో కరోనా బారిన పడిన వారి సంఖ్య 6,77,546 కు చేరింది. కొవిడ్ నుంచి కోలుకోవడంతో వివిధ ఆసుపత్రుల నుంచి 185 మంది డిశ్చార్జి అయ్యారు.

వన్యప్రాణుల శరీరభాగాలకు అంతర్జాతీయ డిమాండ్

● అందుకే జంతువుల వేట, అక్రమ రవాణా పెరిగింది
● వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో సమావేశంలో నిపుణుల వెల్లడి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : వన్యప్రాణులు, వాటి శరీర భాగాలకు అంతర్జాతీయంగా పెరిగిన డిమాండే వాటి వేటకు, అక్రమ రవాణాకు కారణమని వైల్డ్‌లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో నిపుణులు వెల్లడించారు. విచక్షణ రహితంగా జరుగుతున్న వేట వలనే అరుదైన జంతువులు అంతరించే దశకు చేరుకుంటున్నాయని వారు తెలిపారు. బుధవారం అరణ్యభవన్‌లో వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో 15వ ఇంటర్ ఏజెన్సీ సమన్వయ కమిటీ 2021-22 సమావేశం జరిగింది. అటవీ, పోలీస్, జాతీయ పులుల సంరక్షణ అథారిటీ, రెవెన్యూ ఇంటలిజెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్, కస్టమ్స్, రైల్వేస్, సిఐఎస్ ఎఫ్, ఫోరెనిక్స్, సిపిఎంబి, జూలాజికల్ సర్వే, బ్యూరో ఆఫ్ స్టాండర్స్ పోస్టల్ తదితర జాతీయ స్థాయి ఏజెన్సీల అధికారులతో వన్యప్రాణుల వేట, స్మగ్లింగ్ జరుగుతున్న తీరుతెన్నులు, అడ్డుకట్ట కోసం తీసుకోవల్సిన చర్యలపై నిపుణులు చర్చించారు. క్షేత్రస్థాయిలో నిఘా విభాగాలను బలోపేతం చేయడంతో పాటు వివిధ వర్గాల్లో పర్యావరణ సమతుల్యత, వృక్ష జంతు జాతుల ప్రాధాన్యతను పెంచే అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. జాతీయస్థాయిలో అటవీ జంతువుల వేట, స్మగ్లింగ్ జరుగుతున్న విధానాలు, మార్గాలపై వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో అదనపు డైరెక్టర్ తిలోత్తమ వర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వర్మ మాట్లాడుతూ.. అడ్డూ అదుపు లేకండా జరుగుతున్న వేట వలన అరుదైన జంతుజాలం అంతరించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా వివిధ రుపాలలో జరుగుతున్న జంతు వుల వేట, రవాణాపై వివిధ ఏజెన్సీల సెక్యూరిటీ, తనికీ సిబ్బందికి అవగాహన పెంచేలా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో అటవీ రక్షణ, వేట నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశం లో రాష్ట్ర పిసిసిఎఫ్ ఆర్. శోభ వివరించారు.

సచివాలయంలో పాత మసీదు స్థానంలోనే కొత్త మసీదు నిర్మాణం జరగాలి

● మాజీమంత్రి షబ్బీర్ అలీ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: కొడుకు కేటీఆర్‌ను సీఎం చేసేందుకే సచివాలయాన్ని వాస్తుపేరుతో మార్చి నిర్మిస్తున్నారని మాజీమంత్రి షబ్బీర్ అలీ ఆరోపించారు. సచివాలయంలో మసీదు నిర్మాణం జరుగుతున్న స్థలం గత మసీదు ఉన్న స్థలమేనా అని ఆయన ప్రశ్నించారు. వారికున్న సమాచారం మేరకు ఇప్పుడు నిర్మాణం జరుగుతున్న మసీదు పాత మసీదు స్థలం కాదని ఆక్షేపించారు. తమకు నమ్మకం కలగాలంటే గూగుల్ మ్యాప్‌లో చూపించాలని, ముస్లిం మత పెద్దలను పిలిచి అక్కడికి తీసుకువెళ్లి చూపించాలన్నారు. 1947కు ముందు ఉన్న మసీదు నిర్మాణలను కూల్చవద్దని 1991 పార్లమెంట్‌లో చట్టం ఉంది.. దాని ప్రకారం పాత మసీద్ స్థలంలోనే కొత్త మసీద్ నిర్మాణం జరగకపోతే కేసీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదవుతుందని, దీనిపై సీఎం కేసీఆర్‌కు లేఖ రాశానని తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడారు.